

ఒకే చోట ద్వాదశి జ్యోతిర్లింగాలు దర్శనం..

మిగతా 3


# మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం | ఫిబ్రవరి 19 | 2023 | పేజీలు 10




జేఎన్టీయూలో ఎమ్మెల్సీ కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## ఓట్ల లెక్కింపుకు
# పటిష్టమైన ఏర్పాట్లు

కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ, అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఎన్నికల ఆర్.ఓ, ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక జేఎన్టీయూలో కౌంటింగ్ సెంటర్ ఏర్పాటుకు సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా కడప–అనంతపురం–కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్స్ ల భద్రత, స్ట్రాంగ్ రూమ్‌ల ఎంపిక, ఓట్ల లెక్కింపుకు అవసరమయ్యే గదులు, వసతుల ఏర్పాట్లు, బ్యారికేడింగ్ తదితర అంశాలపై ఆయన అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ఎన్నికలకు సంబంధించి మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ , దానికి తగిన ఏర్పాట్లు వెహికల్ పార్కింగ్ కు సంబంధించి, స్థల పరిశీలన చేసి సరైన బారికేట్లతో ఏర్పాట్లు చేపట్టాలన్నారు.

మిగతా 10



ఎస్సై ఉద్యోగాల పరీక్షలకు

## గుర్తింపు కార్డులతో పాటు హాల్ టికెట్లు తప్పనిసరి.

04

జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి.

ఎస్ ఐ ఉద్యోగాల ప్రిలిమినరి పరీక్షలకు హాజరయ్యే అభ్యర్ధులు ఏదేని గుర్తింపు కార్డు, హల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని జిల్లా ఎస్.పి. పక్కిరప్ప కాగినెల్లి విజ్ఞప్తి చేశారు. ఇందుపై అయన శనివారం నోడల్ అధికారులు, పోలీసు అధికారులతో తన ఛేంబర్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏ పి ఎస్ ఎల్ ఆర్ బి నియమ నిబంధనలపై దిశానిర్దేశం చేశారు.జిల్లా కేంద్రంలో ఆదివారం జరుగనున్న ఎస్సై ఉద్యోగాల ప్రిలిమినరి రాత పరీక్షల నిర్వహణ ప్రక్రియ యావత్తు సజావుగా కొనసాగేలా సమిష్టిగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## చంద్రబాబు పర్యటన, లోకేష్ పాదయాత్రలు అధికార పార్టీ నాయకులకు
# నిద్ర లేకుండా చేస్తున్నాయి...



### ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలిచి తీరాలి.. పరిటాల శ్రీరామ్.

టిడిపి అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు జనంలోకి వస్తుంటే అధికార పార్టీ నాయకులకు వణుకు పుడుతోందని కనుకనే వారి పర్యటనలకు అధికార పార్టీ వారు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అయన మండల కేంద్రమైన బత్తలపల్లిలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర సత్యసాయి జిల్లాలో జరుగనుండడంతో పర్యటన ఏర్పాట్ల గురించి చర్చించారు. ముఖ్యంగా అనపర్తిలో చంద్రబాబును అడ్డుకోవడంపై శ్రీరామ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముందుగా పోలీసుల అనుమతి తీసుకున్నప్పటికి పర్యటనను ఎలా అడ్డుకుంటారని అయన ప్రశ్నించారు.

మిగతా 10

## ఎన్టీఆర్ చిత్రాన్ని నూరు రూపాయల నాణెం పై

# ముద్రించడం హర్షనీయం...



### కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపిన సామకోటి ఆదినారాయణ....

**గోరంట్ల, ఫిబ్రవరి 18 మనం న్యూస్ :**

పుట్టపర్తి మున్సిపల్ కేంద్రంలో నందమూరి తారక రామారావు చిత్రాన్ని 100 రూపాయల నాణెం మీద ముద్రించబడుతోందని, శతజయం తోత్సవంలో ఇది ఒక మైలురాయని,విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు బొమ్మ నాణ్యం పై ముద్రించబడుతునందున కేంద్ర ప్రభుత్వానికి తెలుగుదేశం పార్టీ తరుపున, శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు. ధన్యవాదాలు తెలిపారు. తదనంతరం సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ... ఎన్టీఆర్ పేరిట సినిమా ప్రముఖులకు జీవిత కాలంలో చేసిన సేవకు గుర్తింపుగా ఎన్టీఆర్ జాతీయ పురస్కారాన్ని అప్పట్లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 1996 లో నెలకొల్పిందని, అసలు సిసలైన ప్రజానాయకుడు ఎన్టీఆర్అని,ఆంధ్ర ప్రదేశ్ లో,అతను సమకాలికుల్లో అతనంతటి ప్రజానాయకుడు మరొకరు లేరని, వటవృక్షంలాంటి కాంగ్రెసు పార్టీకి ఆంధ్ర ప్రదేశ్ లో దీటైన ప్రత్యామ్నా యాన్ని నిలబెట్టిన గొప్పదనం పూర్తిగా ఎన్టీఆర్‌దేనని, పట్టుదలకూ, క్రమశిక్షణకు మారుపేరైన వ్యక్తి ఎన్టీఆర్ అని.

ఈ కారణాలవల్లనే కాంగ్రెసు పార్టీని ఎదుర్కొని స్థిరమైన ప్రభుత్వాన్నీ,ప్రభావవంతమైన ప్రతిపక్షాన్ని రాష్ట్ర ప్రజలకు ఇవ్వగలిగారని, తెలుగుజాతికీ, తెలుగుభాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ రేనని,. మహిళలకు ఆస్తిలో వాటా ఉండాలని చట్టం తెచ్చిన ఘనత రామారావు దేనని, బడుగు బలహీన వర్గాలకు లక్షలాదిగా ఇళ్ళు కట్టించిన గొప్పతనం అతనుకు దక్కిందని, రెండు రూపాయలకే కిలో బియ్యం వాగ్దానం చేసి, ఎన్నో ఆర్థిక ఇబ్బందులకు ఓర్చి,తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారని, తెలుగుగంగ ప్రాజెక్టులో పట్టుబట్టి రాయలసీమ సాగునీటి అంశాన్ని చేర్చిన ఘనత కూడా ఎన్టీఆర్‌దేననని ,దేశంలో ప్రధాన ప్రతిపక్షాలను ఒకతాటిపైకి తెచ్చిన ఘనత ఎన్టీ రామారావు దని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు కొత్తపల్లి జయప్రకాష్,ఆరోవార్డ్ ఇంచార్జ్ బేకరీ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున,వెంకట్రాముడు, పాపారెడ్డి, గూడూరు శంకర, వెంకటేష్, పుట్ట పోతన్న, అంజనేయులు, సుధాకర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్...

- **ముద్దాయి వద్ద నుండి మద్యాన్ని... ద్విచక్ర వాహనం స్వాధీనం... ముద్దాయిని కోర్టుకు తరలింపు : సిఐ సుబ్బరాయుడు....**

**గోరంట్ల ఫిబ్రవరి 18 మనం న్యూస్ :**

మండల పరిధిలో అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని ద్విచక్ర వాహనాన్ని మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ సుబ్బరాయుడు తెలిపారు. స్థానిక సి ఐ సుబ్బరాయుడు తెలిపిన వివరాల మేరకు.... మండల పరిధిలోని గుంతపల్లి వద్ద నిషా గార్మెంట్ వద్ద కరావులపల్లి గ్రామానికి చెందిన లేట్ చందే నాయక్ కుమారుడు బాలకృష్ణ నాయక్( 39) అను వ్యక్తి ఏపీ 02 ఏ పి 1872 నంబరు గల వాహనంపై "ప్రెస్ " ( మీడియా )అని రాయబడిన ద్విచక్ర వాహనంపై (90 మీ లీ టెట్రా పాకెట్స్ ) 96 హై వాట్స్ చీర్స్ విస్కీ పాకెట్స్ ను తరలిస్తుండగా అతనిని పట్టుకొని అరెస్టు చేసి అతని వద్ద నుండి మద్యాన్ని ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి పెనుగొండ జేపిసియం కోర్టులో హాజరు పరచడం జరిగిందని సిఐ సుబ్బరాయుడు తెలిపారు.ముఖ్యంగా తెలిసిన విషయమేమంటే ముద్దాయి ద్విచక్ర వాహనాల మీద ప్రెస్ అనగా మీడియా అని వ్రాయ బడిందని, ప్రెస్, పోలీస్ అని ద్విచక్ర వాహనాల మీద రాయించుకొని



కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, వర్కింగ్ జర్నలిస్టు మాత్రమే ప్రెస్ అని, వర్కింగ్ జర్నలిస్టులు మరియు పోలీసు వారు తప్ప ఇతరులు ఎవరైనా తమ వాహనములకు ప్రెస్ మరియు పోలీసు అని వ్రాసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారి పై చట్ట పరంగా చర్య తీసుకొనబడునని మరియు వాహనాలను సీజ్ చేయబడునని సిఐ సుబ్బరాయుడు తెలిపారు.

# ఉత్సవాలకు ఆర్థిక సహాయం అందజేసిన దండు శ్రీనివాసులు



**సింగనమల, ఫిబ్రవరి18 మనం న్యూస్:**

సింగనమలలోని హజరత్ సయ్యద్ సాలార్ మసూద్ వలి ఘాజి ఉరుసు సందర్భంగా లైటింగ్ వేయడానికి 20వేల రూపాయలు,సలకం చెరువు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా డ్రామా కార్యక్రమానికి 10వేల రూపాయలు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు నిర్వాహకులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగనమల మండల కేంద్రంలో హిందూ ముస్లిమ్, ప్రతి ఒక్కరు దైవంగా భావించే మసూద్ స్వామి ఉరుసు అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీ కావస్తుంది.

కావున ప్రతిఒక్కరిపైన అస్వామిఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుల్లాయప్ప, పార్లమెంట్ కోశాధికారి శ్రీనివాసులు గౌడ్, యం.ఆదినారాయణ, బీసీ సెల్ అధికార ప్రతినిధి బండి పరుశు రాం, బీసీ సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, కాయల సురేష్ యాదవ్, మైనార్టీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి మహ్మద్ గౌస్, నార్పల మండల నాయకులు, రంగాపురం శ్రీరాములు, శివరామకృష్ణ, తిప్పన్న,

శింగనమల గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి వెంకటనారాయణ,ముంతావెంకటేష్,గడ్డం నారాయణ, రాజుబాబు, జడేజా, శంకర్ నారాయణ,ద్రీప్ సుదర్శన్, ఐటిడిపి చాంపియన్ ముని, కాయల బాలక్రిష్ణ , మెండెంశివ,బాబావలి,సర్వయాజ్, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను పరిశీలించిన

### మేయర్ శ్రీమతి రాజేశ్వరి సుబ్బరాయుడు.

**బళ్ళారి, ఫిబ్రవరి 18 మనం ప్రతినిధి :**

నగరంలోని ఇందిరా పార్క్ సర్కిల్ వద్ద ప్రజా పనుల శాఖ చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను బళ్ళారి సిటీ మేయర్, శ్రీమతి రాజేశ్వరి సుబ్బరాయుడుబళ్లారి గ్రామీణ విభాగం ఎమ్మెల్యే బి నాగేంద్ర,శనివారం ఉదయం పరిశీలించారు. సర్కిల్ కు అవసరమయ్యే ట్రాఫిక్ జాగ్రత్తలు, సర్కిల్ తో పాటు రోడ్లకు ఇరువైపులా వీధిలైట్లు, ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్లు, అండర్ డ్రైనేజీ పనులను ఆమె పరిశీలించి అధికారులకు అవసరమయ్యే సలహా సూచనలను అందించారు. పనుల ముగింపు ముగించడంతోపాటు పనులలో నాణ్యత కాపాడాలని ఈ సందర్భంగా అధికారులకు మేయర్ సూచించారు. కార్యక్రమాలలోఉపమేయం మాలాన్ బి,సిటీ కార్పొరేషన్ స్థాయి సమితి అధ్యక్షుడు, రామాంజనేయులు, సభ్యులు కవిత వన్నప్ప, నూర్. మహమ్మద్ ప్రజా పనుల శాఖ అధికారులు, స్థానిక ప్రజలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

### ఈనెల 24న రాఘవ మెమోరియల్ అసోసియేషన్ 75 అమృత మహోత్సవాలు.

**బళ్ళారి, ఫిబ్రవరి 18 మనం ప్రతినిధి :**

ఈనెల 24వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు రాఘవ మెమోరియల్ అసోసియేషన్ 75 వ అమృత మహోత్సవాలను వేడుకలుగా ఆచరిస్తున్నట్లు, సంఘం గౌరవ అధ్యక్షుడు, కనుగోలు చెన్నప్ప, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాఘవ కళామందిరంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, నెట్టింటి బాగోతం అన్న తెలుగు నాటక ప్రదర్శన ఉంటుందని, కళాభిమానులు అధిక సంఖ్యలో కార్యక్రమాలలో పాల్గొనాలని ప్రకటనలో కోరారు.

# ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ



**కదిరి ఫిబ్రవరి18 మనం న్యూస్:**

కదిరి శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను , కరపత్రాలను కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దారెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కదిరి నియోజకవర్గ ప్రజలందరికీ శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఏట నిర్వహించే శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి ఏడాది మార్చి 2వ తేదీ నుండి 16 వ తేదీ వరకు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అధికారుల సమన్వయంతో బ్రహ్మోత్సవ ఏర్పాట్లను ప్రారంభించడం జరిగిందని, బ్రహ్మోత్సవాలుకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ఏర్పాట్లు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, జెరిపిటి గోపాలకృష్ణ, కార్యనిర్వాహణాధికారి, గురు ప్రసాద్, ఆలయ అర్చకులు, పార్థసారధిచా ర్యులు, నరసింహ చార్యులు, అంజన్ కుమార్ చార్యులు,ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ వీఆర్వో రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓకే చోట ద్వాదశి జ్యోతిర్లింగాలు దర్శనం..







**• శ్రీ బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలు...**

**గోరంట్ల ఫిబ్రవరి 18 మనం న్యూస్ :**

గోరంట్ల పట్టణ నడిబొడ్డున ఉన్న మాధవరాయ ఆలయ ప్రాంగణంలో ప్రజాపిత బ్రహ్మకుమారి రజిని సిస్టర్ మరియు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బలరామ గుప్తా ఆధ్వర్యంలో ద్వాదశి జ్యోతిర్లింగ ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాధవరాయ ఆలయ కమిటీ చైర్మన్ రిటైర్డ్ టీచర్ చింత రామచంద్రారెడ్డి, టీచర్ నాగే నాయక్, మండల అగ్రి అడ్వైజర్ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి హాజరై ద్వాదశ జ్యోతిర్లిం గాల ప్రదర్శన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా పత ప్రజాపిత బ్రహ్మకుమారిరజిని సిస్టర్ మాట్లాడుతూ.., దేశంలో ప్రముఖంగా 22 దేవాలయాల్లో ఈ జ్యోతిర్లింగాలు వెలసి ఉన్నాయని, మహాశివరాత్రి పర్వదినం రోజున ఈ ద్వాదశ జ్యోతిర్లింగాలు దర్శనం చేసుకుంటే మహాభాగ్యం కలుగుతుందని, ప్రజాపిత బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో ఈ ద్వాదశి జ్యోతిర్లింగాల ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి ఒక్కరూ ఈ జ్యోతిర్లింగ దర్శనం చేసుకోని ఆ మహేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నామని ఆమె తెలిపారు.ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బలరాం గుప్తా మాట్లాడుతూ..... మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ప్రజా పిత బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో మండల ప్రజలకు భక్తాదులకు ఏదో ఒక దైవ కార్యక్రమాన్ని నిర్వహించాలని తలంపుతో ఈ మాధవరాయ ఆలయ ప్రాంగణంలో ద్వాదశి జ్యోతిర్లింగ ప్రదర్శన కార్యక్రమం తల పెట్టామని, ఈ కార్యక్రమం సహకరించిన ఆలయ ట్రస్ట్ చైర్మన్ రామచంద్ర రెడ్డికి మరియు ద్వాదశి జ్యోతిర్లింగ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పిలిచిన తక్షణమే విచ్చేసిన పోతుల రామకృష్ణారెడ్డికి, టీచర్ నాగే నాయక్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులు మాట్లాడుతూ.... మొదటిగా మండల ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతున్నామని, మన భారత సంస్కృతిని, హిందూ సంప్రదాయాలను, దేవతారాధనను, పండుగలను సాంప్రదాయ పద్ధతులలోఆనవాయితీగా వస్తున్న ఆచారాల ప్రకారం నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని, అలాంటి కార్యక్రమం సుధీర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేకుండా ఈశ్వరి బ్రహ్మకుమారి వారి ఆధ్వర్యంలో ద్వాదశి జ్యోతిర్లింగ దర్శనం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని, కావున మండల ప్రజలు భక్తాదులు ఈ ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనం చేసుకొని ఆ సర్వేశ్వరుడు బోలాశం కృపకు పాత్రులు కావాలని, అలాగే ఇలాంటి దైవ కార్యక్రమం ప్రజాప్రతి బ్రహ్మకుమారి వారికి మా ధన్యవాదా లు తెలుపుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి కాన్వెంట్ నిర్వాహకురాలు లలితమ్మ, నందగోపాల్, శ్రీనివాసులు, రాజా, క్రిష్టప్ప, నరసింహులు, సూరి తదితరులు భక్తులు పాల్గొన్నారు.



# శంభో శివశంభో

## శివనామస్మరణతో కిక్కిరిసిన శివాలయాలు

**ఓబుల దేవర చెరువు ఫిబ్రవరి18 మనం న్యూస్:**



శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కొని శంభో శివ శంభో అంటూ శివనామ స్మరణతో శివుని దేవస్థానా లు మారుమోగాయి, శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ఓబుల దేవర చెరువు మండల కేంద్రంలో శివాలయం, వంచిరెడ్డిపల్లి వద్ద ఉన్న శివాలయం, తిప్పేపల్లి వద్ద ఉన్న శివాలయం, కొండకమర్ల వద్ద ఉన్న శివాలయం, మామిళ్ల కుంట్ల వద్ద ఉన్న శివాల యలలో శివుని ప్రత్యేక పుష్పాలు పూలతో అలంకరించారు, దేవస్థానా న్ని విద్యుత్తు రంగ దీపాలతో అత్యంత విశేషంగా అలంకరించారు, ఉదయం నుంచి శివునికి ప్రత్యేక పూ జలు అభిషేకాలు నిర్వహించారు, అనంతరం వచ్చిన భక్తాదులకు తీర్థప్రసా దాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు పూజారి మురళి స్వామి, పుల్ల గురు స్వామి, శ్రీకాంత్ స్వామి, తెలిపారు రాత్రి జాగరణకు దేవాల యాల్లో ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## పేదల అభ్యున్నతికి

# దోహదపడే బడ్జెట్

**- రాష్ట్ర మంత్రి బి శ్రీరాములు వెల్లడి.**



**బళ్ళారి, ఫిబ్రవరి 18 మనం ప్రతినిధి :**

రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, 2023 24 సంవత్సరం కోసం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పేదల అభ్యున్నతికి దోహదపడుతుందని రాష్ట్ర మంత్రి బి శ్రీరాములు పేర్కొన్నారు. శనివారం పత్రిక భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై రాష్ట్రంలోని అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని, బడ్జెట్ను రూపొందించారని, రాష్ట్ర అభివృద్ధితోపాటు, పేద కుటుంబాలకు అవసరమయ్యే సంక్షేమ పథకాలు సైతం ప్రాధాన్యత కల్పించారన్నారు. ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రగతిని ముందుకు తీసుకెళుతుంది అన్న విశ్వాసాన్ని ఆయన సందర్భంగా వ్యక్తం చేశారు.

**ఫిబ్రవరి 23న సండూర్ కి అమిత్ షా :** కేంద్ర హోం మంత్రి అమిత్ షా సండూరులో పట్టణంలో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొంటారని, అలాగే అనంతరం విద్యానగర్లోని హయత్ హోటల్ సభాంగణంలో నాలుగు జిల్లాలు, బళ్ళారి, విజయనగర, కొప్పల, రాయచూర్ బిజెపి పార్టీ నాయకుల సమావేశంలో సైతం పాల్గొంటారన్నారు. ప్రతిష్టాత్మకంగా తమ ప్రభుత్వం నిర్వహించిన రాష్ట్ర సమావేశాలలో బడ్జెట్ ప్రసంగానికి కాంగ్రెస్ నాయకులు, చెవిలో పూలు పెట్టుకొని హాజరు కావడం వారి సంస్కృతికి సంప్రదాయా లకు ఇచ్చే గౌరవం ఏమిటోనని ప్రజలకు అర్థమవుతుందన్నారు. ఎన్ని రోజులు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజల చెవులకు పూలు పెట్టారని, ప్రస్తుతం భార్య పెట్టుకొని తిరుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అమిత్ షా సమావేశాలకు ఐక్యతతో పార్టీ నాయకులు జిల్లా నాయకులు విజయవంతానికి కృషి చేయాలన్నారు. విలేకరుల సమావేశంలో బళ్ళారి సిటీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు, గోనాల, మురారి గౌడ, కార్పొరేటర్లు బంగారు హనుమంతు, శ్రీనివాస్ మోత్కర్, మాజీ కార్పొరేటర్ మల్లన గౌడ, జనతా బజార్ డైరెక్టర్, కే వేమన్న, బిజెపి మీడియా సహసంచాలకుడు రాజీవ్ తొగరి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటన అడ్డుకోవడం చాలా దారుణం

## వైసిపి ప్రభుత్వం పై ఫైర్ అయిన సవితమ్మ.

**పెనుకొండ మనం న్యూస్ ఫిబ్రవరి 18**



చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం చాలా దారుణం అని వైసిపి ప్రభుత్వం పై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి సవితమ్మ మండిపడ్డారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని తన కార్యాలయంలో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ...

నిన్నటి రోజున తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు అనపర్తి సభకు అనుమతి తీసుకున్నాక కూడా అడ్డుకోవడం చూస్తుంటే రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం అనేది ఉందా అని ,వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అమలు చేస్తున్నారా అని, రక్షణ కల్పించాల్సిన పోలీసులే అడ్డుకోవడం దుర్మార్గమని, ఏపీలో ప్రతిపక్ష పార్టీలు సభలు సమావేశాలు పెట్టుకునే హక్కు లేదా చంద్రబాబు నాయుడు కి ,నారా లోకేష్ పాదయాత్ర కు వస్తున్న ప్రజాస్పందన చూసి జగన్ భయపడుతున్నారని, ప్రతిపక్ష నాయకుడి పర్యటనను అడ్డుకోవడం, రాష్ట్ర ప్రభుత్వ తీరు అమానుషం దిగజారడమే అని,రాజ్యాంగాన్ని కాపాడాల్సిన పోలీసులు అడ్డుకోవడం సిగ్గుచేటని వైసీపీ ప్రభుత్వం ప్రజా తిరుగుబాటుకు బలికాక తప్పదని, ప్రజలందరూ ఈ బటన్ రెడ్డి ముఖ్యమంత్రి కి అతి తొందర్లోనే బుద్ధి చెప్తారని ప్రభుత్వ తీరుపై తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాధవ నాయుడు, గుట్టూరు మాజీ సర్పంచ్‌లు సూర్యనారాయణ, జయప్ప, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు , తిపేంద్ర నాయుడు, దాదు, మంజు ,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి



ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వెళుతున్న టిడిపి నాయకులు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

చెన్నేకొత్తపల్లి ఫిబ్రవరి 18 మనం న్యూస్:

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం మరియు మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు చెన్నేకొత్తపల్లి మండలం కేంద్రము తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి పర్యటనలో జరిగిన సంఘటనకు మద్దతుగా వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేస్తూ నల్ల బ్యాజి లు ధరించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు ఉపాధ్యక్షులు దండు ఓబులేసు, మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, మాజీ ఎంపిపి అంకే అమరేంద్ర, బీసీ సెల్ అధికార ప్రతినిధి యజ్జ శంకర్, తెలుగు యువత బెస్త నాగార్జున, ప్రధాన కార్యదర్శి ముత్యాలు, టీఎన్ఎస్ఎఫ్ భార్గవ, రామకృష్ణారెడ్డి, ముష్టి కోవెల నరసింహులు, న్యామద్దల భాస్కర, కిష్టప్ప, కాన శివ, ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కో ఆప్షన్ సభ్యుడు మృతి పార్టీకి తీరని లోటు ఎమ్మెల్యే.

కదిరి ఫిబ్రవరి 18మనం న్యూస్:

తనకల్లు మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎస్ ముస్తఫా అనారోగ్యంతో నిన్నటి దినం తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్ధారెడ్డి వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్తఫా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడని వారు పార్టీకి ఎనలేని సేవ గడించారని వారి మృతికి సంతాపం తెలుపుతూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు. ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భౌతిక కాయానికి నివాళులర్పించారు.

## అత్యంత వేడుకలుగా మహాశివరాత్రి ఆచరణ.

బళ్ళారి, ఫిబ్రవరి 18 మనం ప్రతినిధి :



హిందువుల పర్వదినాలలో ఒకటైన మహాశివరాత్రిని నగరం లోని ప్రజలు అత్యంత వేడుకలుగా ఆచరించారు. తెల్లవారుజామునే నగరంలోని కోటే మల్లేశ్వర స్వామి ఆలయంలో, సామూహిక అభిషే కాలు కుంకుమార్చనలు విశేష పూజలు జరుగుతాయి. శ్రద్ధ భక్తులతో భక్తాదులు కార్యక్రమాల లో పాల్గొని మహాశివుడికి అభిషేకాదలను నిర్వహించారు. కరోనా కారణంగా, గత మూడు సంవత్సరాలు నిరాడంబరంగా నిర్వహించిన శివరాత్రి వేడుకలు, ఈ సంవత్సరం ప్రభుత్వం ఎలాంటి కఠిన నిబంధనలను విరమించు కోవడంతో, శంభో శంకర నిదర్శనం కోసం పోటెత్తారు. ప్రధానంగా శైవ దేవాలయాలు, సత్యనారాయణపేట వద్ద గల శివాలయం, త్రయంబకేశ్వర దేవాలయం నాగేశ్వర స్వామి దేవాలయం వాళ్ళతో పాటు అన్ని దేవాల యాలలో విశేషాలు పూజలు జరిగాయి. ఎండోమెంట్ విభాగానికి చెరిన కోటి మల్లేశ్వర స్వామి ఆలయంలో, కార్యనిర్వహణాధి, కారి హనుమంతప్ప, స్వామి వారి దర్శనం కోసం విచ్చేసిన భక్తాదులకు అవసరమయ్యే క్యూలైన్ల బారికేడ్లు, విద్యుత్ దీపాలు తాగునీరు సౌచాల యాల ఏర్పాటుకు శ్రద్ధ వహించారు. ఈ సంవత్సరం భక్తర్లు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా పరమేశ్వరుడి దర్శనం పొంది తీర్థ ప్రసాదాలను అందుకున్నారు.

## సమస్యల లేని విద్యా రంగంగా రూపొందించాలి

– ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 18 మనం న్యూస్ :

సమస్యలు లేని విద్యారంగంగా రూపొందించాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. శనివారం అంతర్జాలం ద్వారా జరిగిన సమావేశంలో ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే విద్యా సంవత్సరం సమస్యలేని విద్యారంగంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వాన్ని కోరారు. అకడమిక్ ప్రారంభం ముందే పూర్తి స్థాయిలో పాఠ్యపు పుస్తకాల పంపిణీ జరగాలన్నా రు. బదిలీ కోడ్ ఉపాధ్యాయులకు రూపొందించి వేసవిలో బదిలీలు, పదోన్నతులు జరపాలని కోరారు. అకడమిక్ మధ్యలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించడం ద్వారా విద్యా తరగతులు నష్టపోతుందని వివరిస్తూ వేసవిలోనే ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించాలని తెలిపారు. అంతకుముందే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. యాప్ల బెడద తొలగించాలన్నారు. బోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఫోర్టో ఛైర్మన్ కరణం హరికృష్ణ, ఎస్ ఎల్ టి ఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అంకాల కొండయ్య, గాండ్లపర్తి శివానందరెడ్డి, ఆర్జెయుపి ముత్తోజి వీరబ్రహ్మం, ఏపీ సిపిఎస్ ఈఏ రామాంజనేయులు, ఏపీటీఎఫ్ అశోక్ కుమార్, ఆపస్ ఎర్రిస్వామి, డి డబ్ల్యుటిఏ పెద్దన్న , ఏపీఎమ్ టిఎఫ్ సిద్దగిరి శ్రీనివాసులు, ఎన్.టి.ఏ ప్రేమనాథరెడ్డి, ఎమ్మెస్ పి టి ఏ కోమటి శివశంకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ యుఎస్ శివార్జున, నాయకులు హరినాథ్, కోట ఓబుల్ రెడ్డి, మధుమతి, జనార్దన్ రెడ్డి, శ్రీనివాసులు, రమణ రవికుమార్, నాగప్ప, సుబ్రహ్మణ్యం ,భాస్కర్, బాలకృష్ణ, నాగరాజు, ఉమా మహేష్, ధర్మరాజు, ఖలందర్ తదితరులు పాల్గొన్నారు.

## మామూళ్ల కోసం విలేఖరుల ఒత్తిడి

బళ్ళారి, ఫిబ్రవరి 18 మనం ప్రతినిధి :



కొంతమంది విలేకరులు, తనను మామూళ్ల కోసం ఒత్తిడి చేసినట్లు బళ్లారి సిటీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి ఆరోపించారు. శనివారం పత్రిక భవనంలో విలేకరుల సమావేశంలో ముగింపులో సోమశేఖర్ రెడ్డి నిలబడి మాట్లాడుతూ, ఈ సమావేశంలో చెప్పాలో, వద్దో నాకు తెలియదు గానీ, కొంతమంది విలేకరులు మంత్రి మామూళ్ల కోసం తనను డిమాండ్ చేశారని, ఇందుకు తాను వ్యతిరేకించడంతో తనపై లేనిపోని ఆరోపణలతో వార్తలు రాస్తున్నట్లు తెలిపారు. వాస్తవాలు ప్రజలకు తెలుసు కాబట్టి ఇలాంటి విలేకరులు వార్తలు రాసినా తనకు ఒరిగేదేమీ లేదని స్పష్టం చేశారు ఇటీవల బళ్ళారి నగరంలో చోటు చేసుకున్న కొన్ని పరిణామాల కారణంగా సోమశేఖర్ రెడ్డి ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది.

## ప్రత్యేక పూజలో నిర్వహించిన



### టీడీపీ శింగనమల నియోజకవర్గం ఇంచార్జ్ బండారు శ్రావణి శ్రీ



శింగనమల (మనం న్యూస్):

నియోజకవర్గంలో మహా శివరాత్రి పర్వదినాన శింగనమల మండలం పరిధిలోని వెస్ట్ నరసాపురం పంచాయతీ చిన్న జలాలాపురం గ్రామం లో వెలసిన శ్రీ శ్రీధోనరామేశ్వర స్వామి ప్రత్యేక పూజలో అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. శింగనమల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బండారు శ్రావణి శ్రీ,శింగనమల నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు బండారు లీలావతి ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



లేపాక్షి ఆలయ విశిష్టతను తెలుసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లా సెక్రటరీ సత్య ప్రభాకర రావు దంపతులు.

## ఎస్సై ఉద్యోగాల పరీక్షలకు గుర్తింపు కార్డులతో పాటు హాల్ టికెట్లు తప్పనిసరి.

అనంతపురం. ఫిబ్రవరి 18 మనం న్యూస్

అనంతపురం, పరిసర ప్రాంతాలలో మొత్తం 20 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పరీక్షలకు ఉమ్మడి అనంతపురం జిల్లాలకు చెందిన 13,423 మంది అభ్యర్థులు హాజరుకానున్నారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తిరిగి మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఎస్సై ఉద్యోగాల ప్రిలిమినరి రాత పరీక్షలు జరుగునున్నాయి. పరీక్షల సమయం కంటే ముందు గంట నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించడం జరుగుతుందన్నారు.ఒక నిముషం ఆలస్యంగా వచ్చినా అనుమతించేది లేదన్నారు.అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ తో పాటు ఒరిజినల్ ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ , తదితర గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తీసుకురా వాలన్నారు.సెల్ ఫోన్, వాచ్, తదితర ఎలెక్ట్రానిక్ వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించేది లేదన్నారు.మాల్ ప్రాక్టీస్, కాఫీయింగ్, తదితర అక్రమాలకు తావులేకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నామన్నారు.ఎగ్జామ్స్ సెంటర్ల వద్ద డీఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ ల ద్వారా పర్యవేక్షణ జరుగుతుందన్నారు. సమావేశంలో జెఎన్టీయు ప్రిన్సిపాల్సుజాత, అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, ఎ.హనుమంతు, డీఎస్పీలు జి.ప్రసాదరెడ్డి, ఎస్ మహబూబ్ బాషా, సి.ఎం గంగయ్య, శ్రీనివాసులు ( ఏ.ఆర్ ), తదితరులు పాల్గొన్నారు.

# వెలుగులోకి వచ్చిన అరుదైన వీరగల్లు...





**గోరంట్ల ఫిబ్రవరి 18 మనం న్యూస్**

విజయనగర కాలం నాటి అత్యంత అరుదైన వీరగల్లు శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం వాన వానవోలు గ్రామంలోవద్ద వెలుగు చూసినట్టు ప్రముఖ చారిత్రక పరిశోధకుడు మైనా స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. వానవోలులోని రంగనాథ స్వామి గుడిని పరిశీలించాలన్న గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు మైనా స్వామి శనివారం గ్రామంలో పర్యటిస్తుండగా ఒక చెత్తకుప్ప పక్కన పడి ఉన్న రాతి స్తంభం ఆకర్షించింది. దానిపై చెత్తాచెదారం ఉండడమే కాకుండా కట్టెలు కూడా ఉన్నాయి. గ్రామస్తుల సహకారంతో వాటిని తొలగించి,బండను చూడగా అరుదైన అద్భుతమైన వీరగల్లు వెలుగులోకి వచ్చింది. వీరగల్లు క్రీస్తుశకం 1405 సంవత్సరం నాటిదిగా మైనా స్వామి గుర్తించారు. వీరగల్లు నాలుగు విభాగాలుగా ఉంది. రెండో భాగంలో ఒక శాసనం చివరి భాగంలో మరో శాసనం ఉంది.వీరగల్లు సుమారు 8 అడుగుల పొడవు 4 అడుగుల వెడల్పు రెండు అడుగుల మందంతో ఉంది. మొదటి భాగంలో వీరుడు శివుని పక్కగా ఉండగా శివుని మరోవైపు నంది వాహనం కూర్చొని ఉంది. దిగువ భాగంలో వీరుడు వీరుని భార్య సతి సహగమనం చేయడానికి ముందు వీడ్కోలు తీసుకుంటున్నట్టుగా శిల్పాన్ని మలిచారు. వారు ఒక వేదికపై కూర్చున్నారు. వారికి కుడివైపునున్న ఒక స్తంభం చాలా అరుదుగా ఉంది.అందులో ఒక చేయి శాసనాన్ని చూపిస్తున్నది. కింది భాగంలో వీరుడు నిలబడుకుని ఉండగా మరోవైపు గుర్రాన్ని నిలువరిస్తున్నాడు. శిల్పాల కింద శాసనంలో సతీసహగమ నానికి సంబంధించినటువంటి వివరాలు ఉన్నాయి. స్వస్తిశ్రీ జయ అభ్యుదయ శకవర్ష 1327 పార్థివ సంవత్సరం అని శాసనం మొదలవుతుంది. శాసనం కన్నడ భాషలోఇది ఉంది. ఇంగ్లీషు తేదీ ప్రకారం క్రీస్తుశకం 1405లో వీరుడు వీర మరణం పొందినందుకు గుర్తుగా ఈ వీరశిలను ఏర్పాటు చేశారు. విజయనగర సామ్రాజ్యాన్ని రెండో హరి హర రాయలు పరిపాలిస్తున్న కాలంలో వినుకొండలో జరిగిన ఒక యుద్ధంలో రామచంద్ర దేవా నాయకరు అనే ఒక వీరుడు వీరమరణం పొందాడు. రామచంద్ర దేవా భార్య గంగసాని భర్తతోపాటు సతీసహగమనం చేసినట్టు శాసనం చెబుతున్నది. గంగసాని పామిడి కి చెందిన వ్యాపారి బయన్న శెట్టి కుమార్తె రామచంద్ర దేవా నాయకునిది బహుశా వానవోలు స్వస్థలం అయి ఉంటుంది. అందువల్లనే అరుదైన వీరగల్లు ఆయన స్మారకార్థం వానవోలులో వెలసినట్టు చారిత్రక పరిశోధకుడు మైనా స్వామి పేర్కొన్నారు. ఇటువంటి అరుదైన వీరజల్లులను సమీప ప్రాంతంలోని పురావస్తు ప్రదర్శనశాలకు తరలించి పరిరక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు మైనాస్వామి వివరించిన వీరగల్లు విశేషాలను మైనాస్వామి ద్వారా తెలుసుకొని వానవోలు గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## అసభ్యకర పోస్టింగులపై పోలీసులకు ఫిర్యాదు

**అనంతపురం. ఫిబ్రవరి 18 మనం న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు, ఓ మహిళా మంత్రిపై అసభ్యకర, అభ్యంతకరమైన పోస్టింగులను సోషియల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషియల్ మీడియా ప్రతినిధులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అసభ్య కర మేసేజులతో పాటు వాటిని సోషియల్ మీడియాలో అప్లోడ్ చేసిన ఐడీ నంబర్ల వివరాలను ఎస్సై నబీరసూల్ కు అందజేశారు. ముఖ్యమంత్రి కుటుంబంపై అసభ్యకర పోస్టులు పెడుతున్న వారిపై కేసులు నమోదు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో అనంతపురం, సత్యసాయి జిల్లాల సోషియల్ మీడియా కన్వీనర్లు నరేంద్రనాథ్ రెడ్డి, షాషావలి, సోషల్ మీడియా ప్రతినిధులు నవీన్ రెడ్డి, శ్రావణ్ కుమార్ రెడ్డి , భీమ్ శెట్టి శ్రీనివాస్, భార్గవ, బొమ్మన చంద్రశేఖర్, ఇర్ఫాన్ బాషాలు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి





**లేపాక్షి ఫిబ్రవరి 18 మనం న్యూస్:**



శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి మండలం లో వెలసిన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శ్రీ దుర్గాపాపనాశేశ్వర వీరభద్రస్వామి ఆలయం ను రాష్ట్ర హైకోర్టు జడ్జి భట్టు దేవానందం దంపతులు శివరాత్రి పండుగ సందర్భంగా శనివారం ఉదయం సందర్శించారు.ఈ సందర్భంగా వారికి జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఐ.పి.ఎస్.,పెనుకొండ ఇంఛార్జి సబ్ కలెక్టర్ తిప్పేనాయక్ పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికారు.అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం హెచ్ నరసింహమూర్తి, అర్చకులు శ్రీనివాసకుమార్ ,లక్ష్మీనరసింహ శర్మ వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అర్చకులు వారికి ఆలయ ప్రాశిష్ట్యత గురించి వివరించారు. ఏడు పడగల నాగేంద్రుడు,వినాయక విగ్రహం ,అసంపూర్తి మంటపం ,సీతాదేవి పాదం మరియు శిల్పకళా ప్రాచుర్యం గూర్చి అర్చకుల ద్వారా తెలుసుకున్నారు.అనంతరం వేలాడే స్తంభం చూసి హైకోర్టు జడ్జి దంపతులు ఆశ్చర్యచకితులైనారు. ఆలయ శిల్పకళా చాలా అద్భుతంగా ఉందని జడ్జి దంపతులు తెలిపారు. అనంతరం దుర్గాదేవి వీరభద్ర స్వామికి అర్చకులు ప్రత్యేక పూజలు జరిపి ప్రసాద వినియోగం గావించారు.అదే విధంగా శనివారం మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లా సెక్రటరీ సత్య ప్రభాకర రావు ఆలయాన్ని దర్శించుకుని పూజా కార్యక్రమము లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి ఆలయ మర్యాదలతో వారిని సత్కరించి నంది జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్పీ.యశ్వంత్, జిల్లా జడ్జి శ్రీనివాసులు, న్యాయ మూర్తులు శైలజ, వందన, రాజ్యలక్ష్మి, శ్రీధర్, హిందూపురం రూరల్ సీఐ వేణుగోపాల్ ,లేపాక్షి తహశీల్దార్ కే.బాబు,డిప్యూటీ తహశీల్దార్ కుమార్ స్వామి రెడ్డి,లేపాక్షి ఎస్ ఐ మునీర్ అహ్మద్, సిబ్బంది ,చిలమత్తూరు ఎస్ ఐ శ్రీనివాసులు వారి వెంట ఉన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నల్ల బ్రిడ్జిలతో నిరసన తెలుపుతున్న దృశ్యం

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారత రాజ్యాంగం కాపాడండి.

**బ్రహ్మసముద్రం,ఫిబ్రవరి18(మనం న్యూస్)**

కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండల కేంద్రం నందు తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మాదినేని ఉమమహేశ్వర్ నాయుడు సూచనలతో బ్రహ్మసముద్రం టిడిపి మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఆధ్వర్యంలో నిన్నటి రోజు రాష్ట్ర పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను అనపర్తి సభకు పోలీసులు అనుమతి ఇచ్చి మళ్లీ రద్దు చేసి చంద్రబాబు గారిని అనపర్తి పర్యటన అడ్డుకున్నందుకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిని నిరసిస్తూ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు. మాజీ కన్వీనర్ కేశవరెడ్డి .ఉపసర్పంచ్ తలారి పరమేష్. క్లస్టర్ ఇంచార్జ్ మాజీ ఇంచార్జ్ నాగరాజు. టీడీపీ సీనియర్ నాయకులు పి లక్ష్మీపతి .మాజీ జెడ్పిటిసి చెన్నప్ప .తెలుగు యువత నాయకులు శివ యాదవ్.. మండల అధ్యక్షుడు ఎం లోకేష్. మాజీ డీలర్ ఈశ్వర్ రెడ్డి .ఈ కృష్ణ షఫీ. ఐ టి డి పి గ్రామ కో ఆర్డినేటర్ బ జ్జన్న. కే చంద్ర ఎం అనిల్ కుమార్.వడ్డే శివ.రామకృష్ణ.సిద్దప్ప.కుమార్. పల్లెక్కి. లక్ష్మన్న. సముద్రం బ్రహ్మసముద్రం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కోన కన్వాశ్రమంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవం

**చెన్నేకొత్తపల్లి ఫిబ్రవరి 18 మనం న్యూస్:**

చెన్నేకొత్తపల్లి ఫిబ్రవరి 18 మనం న్యూస్: మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని ఆహ్లాదకరమైన వాతావరణంలో శ్రీ కోన కన్వాశ్రమం నందు మల్లేశ్వర స్వామి సన్నిధిలో మహాశివరాత్రి జాగారణ పండుగ కార్యక్రమాలు ఆశ్రమ అధ్యక్షులు గోపీచంద్రా స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గోపూజ, ధ్వజారోహణం, మల్లేశ్వర స్వామి మహా రుద్రాభిషేకము, కోన మల్లేశ్వర స్వామికి భక్తుల చేతుల మీదుగా జలాభిషేకము, గోపి చంద్ర స్వామి, స్వరూపానంద స్వామి అనంతపురం ,శివానంద స్వామి కర్ణాటక బళ్ళారి వివిధ ఆధ్యాత్మిక గురువుల ఉపన్యాసము లు రాత్రి 12 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవము, భాజా భజంత్రీల నడుమ ఉత్సవమూర్తుల ఊరేగింపు తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.భక్తి గీతాలతో వెంకటగిరిపాలెం , చెన్నే కొత్తపల్లి, వెంకటంపల్లి, ధర్మవరం, కురాకులపల్లి ,గొల్లపల్లి తదితర గ్రామాల భజన బృందాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు స్వామి , గోపి చంద్ర స్వామి ల శిష్య బృందము మరియు భక్త బృందము, కోన కన్వాశ్రమం పరిసర గ్రామాల్లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కియా ఇండస్ట్రియల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటరమణ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.







# కమనీయం శివపార్వతుల కళ్యాణం

**అనంతపురం, ఫిబ్రవరి 18 మనం న్యూస్ :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం నగరంలోని ఆరవ రోడ్డులో గల శివాలయంలో శివపార్వతుల కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్, టిడిపి మహిళ విభాగం నగర అధ్యక్షురాలు, ఆలయ ధర్మకర్తలు విజయశ్రీ, శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శివపార్వతుల వివాహ మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా శివపార్వతుల కల్యాణోత్సవం అంగ రంగా వైభవంగా నిర్వహించామని తెలిపారు. వర్షాలు బాగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో.. సుఖసంతోషాలతో ఉండాలని దేవుడిని ప్రార్థించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు.

# ఓడీసీలో జనసేన కార్యాలయం ఏర్పాటు

- పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం
- జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్

**అనంతపురం, ఫిబ్రవరి 18 మనం న్యూస్ :**

జనసేన పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం ఓడిసి మండలం కొండకమర్ల గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని పత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో




బలోపేతం చేసేందుకు శక్తివంచ లేకుండా కృషి చేస్తామన్నారు. జన సైనికులు ప్రతి ఒక్కరూ క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని.. భవిష్యత్తులో అది రక్షణ కవచంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పలువురికి చిలకం మధుసూదన్ రెడ్డి, పత్తి చంద్రశేఖర్ లు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మండల ముఖ్య నాయకులు కొండబోయిన సతీష్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి రాపా ధనుంజయ, బుక్కపట్నం మండల అధ్యక్షులు జయరాం, ఓడిసి మండల అధ్యక్షులు ఈశ్వర్, పుట్టపర్తి మండల అధ్యక్షులు పెద్దన్న, నల్లమడ మండల అధ్యక్షులు మహేష్, జిల్లా కార్యదర్శి అవుకు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుకు విశేష ప్రజాధరణ. వైసిపి ప్రభుత్వానికి వణుకు.



**ధర్మవరం. ఫిబ్రవరి 18 మనం న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభలకు లభిస్తున్న విశేష ప్రజాదరణ చూసి వైసిపి ప్రభుత్వానికి వణుకు పుట్టిందని ధర్మవరం దేశం నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక కళాజ్యోతి సర్కిల్ వద్ద తెలుగుదేశం శ్రేణులు నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశం నాయకులు మాట్లాడుతూ తమ తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు అనపర్తి సభకు పోలీసులు అనుమతి మంజూరు చేసి తిరిగి రద్దు చేశారని ఇది చాలా అన్యాయమన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు కనుసైగా చేసి ఉంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ఒక్క అడుగు కూడా భూమి మీద పడేది కాదన్నారు. వై సి పి ప్రభుత్వ పాలకులు గతం మరిచి నేడు చంద్రబాబు పర్యటనను అడుగడుగునా అడ్డుకోవడం దుర్మార్గమైన చర్యయన్నారు. నారా చంద్రబాబు నాయుడు తూర్పుగోదావరి జిల్లా పర్యటనను అడ్డుకోవడం వైసిపి ప్రభుత్వ అసమర్థ చర్యయని తెదేపా నాయకులు ముక్తకంఠంతో ఖండించారు. ప్రతిపక్షాలపై వైసీపీ ప్రభుత్వం పోలీసుల ద్వారా విధిస్తున్న నిర్బంధాలను వెంటనే ఉపసంహరించు కోవాలన్నారు. అనపర్తి సభకు పోలీసులు మంజూరు చేసిన అనుమతులను వెంటనే రద్దు చేయడం వంటి చర్యలను వైసిపి ప్రభుత్వ తుగ్లక్ చర్యగా అభివర్ణించారు. గతంలో వై. యస్. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసేటప్పుడు చంద్రబాబు నాయుడు కనుసైగా చేసి ఉంటే జగన్మోహన్ రెడ్డి భూమి మీద కాలు కూడా మోపే వారు కాదన్నారు. చంద్రబాబుకు లభిస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక వైసీపీ ప్రభుత్వం పోలీసులు ద్వారా సభలను అడ్డుకోవడం జరుగుతోందన్నారు. ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. వై. సి. పి. కూడా ప్రజాక్షేత్రంలో నిలిచి ప్రజల మెప్పు పొందాలన్నారు. అంతేగాని అధికారులు, పోలీసుల ద్వారా చంద్రబాబు సభలను అడ్డుకోవడం పిరికితనం అన్నారు. రాబోవు కాలంలో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని అప్పుడు న్యాయ విచారణ జరిపించి చట్టం ముందు దోషులుగా నిలబెట్టాల్సి వస్తుందని తెదేపా నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కమతం కాటమయ్య, నీలయ్యగారి ఫణికుమార్, పరిసే సుధాకర్, చారుగుండ్ల ఓబిలేసు,పురుషోత్తం గౌడ్,వెంకటేష్ బాబు, పోతుకుంట లక్ష్మన్న,తెలుగుమహిళలు సాహెబ్బి, ముత్తుకూరు బీబీ తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన తెదేపా నాయకులు



**పెనుకొండ మనం న్యూస్ ఫిబ్రవరి 18**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అనపర్తి సభకు పోలీసులు అనుమతి ఇచ్చి మళ్లీ రద్దు చేసినందుకు నిరసనగా సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెదేపా నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు .ఈ సందర్భంగా తెదేపా నాయకులు ప్లకార్డులు ప్రదర్శించి జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ..జగన్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల పైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని పోలీసులను అడ్డుపెట్టుకొని చంద్రబాబు నాయుడు సభను అడ్డుకోవడం సరికాదని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి వెంకటరాముడు, పట్టణ అధ్యక్షుడు రవిశంకర్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి హుజూర్ లాఖాన్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రామలింగ, జిల్లా ఆఫీసు సెక్రటరీ సాయి ప్రసాద్, ముస్లిం మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు రియాజ్, ఉపాధ్యక్షుడు వాజిద్, పట్టణ ప్రధాన కార్యదర్శి వలీ పీర్, హిందూపురం పార్లమెంట్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి షౌకత్, ముస్లిం మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దన్న, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంద్రూస్, 17వ వార్డ్ ఇంచార్జ్ చంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ ఆవుల నరేంద్ర, చంద్రమౌళి (నాని), 13వ వార్డు ఇన్చార్జ నంజుండ, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఖాదిర్, పట్టణ బీసీ సెల్ కార్యదర్శి నాగరాజు, కుమ్ము వెంకటేష్, నజీర్, నియోజకవర్గ రైతు కార్యదర్శి వడ్డె నాగప్ప, రైతు మండల అధ్యక్షుడు పోతిరెడ్డి, శివ,టెంకాయల ఫారుక్, హర్షద్ అలీ, షమున్, నాగరాజు, నారాయణ, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.



# యువగలం పాదయాత్రలో బండి పరశురాం

**అనంతపురం, ఫిబ్రవరి 18 మనం న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్ర శనివారం చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తికి చేరుకుంది. ఈ యాత్రలో అనంతపురం టిడిపి నాయకులు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరుశురాం.. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నారా లోకేష్ కు వివరించారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ ముందు రైతుల ధర్నా...

## ఏఇ హామీతో విరమణ.



**అగలి మనం న్యూస్ ఫిబ్రవరి 17**

శ్రీ సత్య సాయి జిల్లా ఏ ఈఅగలి మండలం మదూ డి విద్యుత్ సబ్ స్టేషన్ ముందు కొమరేపల్లి, రావూడి పంచాయితీకి చెందిన వందలాదిమంది రైతులు శనివారం సబ్ స్టేషన్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాదిమంది రైతులు చేరుకొని తాము పెట్టిన పంటలు వేరుశనగ, వరి, రాగి, మిర్చి, దోసకాయ, గుమ్మడికాయ, కనకాంబరపూలు, మల్లెపూల తోటలు, వక్క, టెంకాయ తోటలు,నీళ్లు పెట్టకపోవడంతో ఎండిపోతున్నాయని పగటిపూటనే నిరంతరాయంగా 9 గంటల వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయాలని విధుల్లో ఉన్న ఏఈ శ్రీనివాస్ బాబును నిలదీశారు. ఇందుకు మండల విద్యుత్ అధికారి శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ ఆగలి,మధుడి, పి. బాడిగరా విద్యుత్ సబ్ స్టేషన్ 3పీడర్ల ద్వారా ఒకే టైంలో వ్యవసాయానికి త్రీఫేస్ కరెంటు ఇవ్వడం కుదరదని, 6 గంటల విద్యుత్తు వ్యవసాయానికి ఇస్తున్నామన్నారు. ఇంకా కొద్ది రోజుల లోపు రామనపల్లి దగ్గర కొత్తగా నాలుగు కోట్ల రూపాయలతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని మండలంలోని రైతులు సహకరించాల్సిందిగా రైతులను ఏఈ కోరారు. ఎండాకాలంలో నీళ్లతడి పెట్టకపోవడంతో తాము ఎంతో ఆర్థికంగా నష్టపోతున్నామని చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు వంటావార్పు చేస్తూ ఇక్కడ నుంచి కదలబోమని పై అధికారులతో ఏ ఈ మాట్లాడాలని రైతులు భీష్మించు కూర్చున్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

**- ఘనంగా హేమావతిలో ప్రారంభమైన స్వామివారి బ్రహ్మోత్సవాలు**

**మడకశిర,ఫిబ్రవరి 18,మనంన్యూస్:**



మహాశివరాత్రి పర్వదినంను పరష్క రించుకుని నియోజకవర్గంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలా డాయి. శనివారం తెల్లవారుజాము నుంచే శివుడి దర్శనంకోసం భక్తులు బారులుతీరారు. గత నెల రోజులనుంచి మాఘ మాసం సందర్బంగా రోజువారిగా దేవాల యాలలో భక్తులు ప్రత్యేక పూజ లను జరిపించి అఖరు రోజైన మహాశివరాత్రి సందర్బంగా శివుడి అనుగ్రహం కోసం పోటెత్తారు. రాత్రి భక్తులు ఓంనమః శివాయ స్మరణలతో ఉపవాస దీక్షభూని జాగరణ చేయడం విశేషం.

**ఘనంగా హేమావతిలో ప్రారంభమైన శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు:** అమరాపురం మండలంలోని ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామి వారికి ఉదయం వివిధ అభిషేకములు నిర్వహించి ప్రత్యేక అలంకరణచేసి మహా మంగళ హారతి,తీర్థప్రసాద వినియోగం గావించారు.

# చంద్రబాబు పర్యటన అడ్డుకోవడం అతిదారుణం

**- టిడిపి పాలనలో తలచుకుంటే జగన్ పాదయాత్ర చేసేవారా? : మాజీ ఎమ్మెల్యే ఈరన్న**




**ఆడకశిర,ఫిబ్రవరి 18,మనంన్యూస్:**

మాజీ సిఎం,టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పర్యటనను ప్రభుత్వం అడ్డుకోవడం అతి దారుణమని మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జీ మద్దనకుంట ఈరన్న తీవ్రంగా ఖండించారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం రోజున తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు అనపర్తి సభకు అనుమతి తీసుకున్నా కూడా అడ్డుకోవడం చూస్తుంటే రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం అనేది ఉందా? అంటూ ఘాటుగా ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడుకి రక్షణ కల్పించాల్సిన పోలీసులే అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. ఏపీలో ప్రతిపక్ష పార్టీలు సభలు సమావేశాలు పెట్టుకునే హక్కు లేకుండా చేయడం న్యాయమేనాఅన్నారు. చంద్రబాబు నాయుడు, నారాలోకేష్ పాదయాత్ర కు వస్తున్న ప్రజాస్పందన చూసి జగన్ భయపడిపోతున్నారన్నార ప్రతిపక్ష నాయకుడి పర్యటనను అడ్డుకోవడం రాష్ట్ర ప్రభుత్వ తీరు అమానుషం మన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన పోలీసులు రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేయాలనుకోవడం సిగ్గుచేటన్నారు. టిడిపి పాలనలో సిఎం చంద్రబాబు నాయుడు తలచుకుంటే జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసేవార అంటూ ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సన్నావేశంలో రాష్ట్ర బిసి సాధికారత వక్కలిగ కన్వీనర్ పాండురంగప్ప,మాజీ ఎంపీపీలు ఆదినారాయణ,అశ్వత్థామప్ప,జిల్లా కార్యదర్శి రవిభూషన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, రైతు అధ్యక్షులు రాజ్ గోపాల్,నాయకులు క్రిష్టప్ప, ఈశ్వరప్ప, టి.డి.పల్లి మంజునాథ్ గౌడ్, ఈశ్వర్ సాగర్, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్దలతో శ్రీషిర్డి సాయిబాబా దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు

**మడకశిర,ఫిబ్రవరి 18,మనంన్యూస్:**



మడకశిర పట్టణంలోని శ్రీ షిర్డి సాయిబాబా దేవాలయంలో శనివారం భక్తులు భక్తిశ్రద్దలతో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబా వారికి ప్రత్యేక పూజలను జరిపించారు. ఈ సందర్బంగా శ్రీదత్తబాణలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారికి ఉదయం వివిధ అభిషేకాలు జరిపించి ప్రత్యేక అలంకరణచేసి మహామంగళ హారతి,తీర్థ ప్రసాద వినియోగం చేపట్టారు. బాబా సన్నిదానంలో నిత్యాన్నదానంనకు 23మంది దాతలు ముందుకొచ్చి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులే కాకుండా కర్నాటక,తదితర ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు,యాత్రికులు పాల్గొన్నారు.



# చాలకూరులో ఘనంగా శివరాత్రి వేడుకలు...

**సోమందేపల్లి, ఫిబ్రవరి 18 మనం న్యూస్ :**

మండల పరిధిలోని చాలకూరు గ్రామంలో శనివారం నాడు శివరాత్రి వేడుకలను ఆలయ అధ్యక్షుడు తంబి వేణుగోపాల్, శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా శివరాత్రి వేడుకలు నిర్వహించారు అదేవిధంగా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకలు నిర్వహించారు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివనామస్మరణతో శివుని దేవస్థానం మారుమోగాయి శివాలయంలో శివుని ప్రత్యేక పూలతో అలంకరించి దేవస్థానాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి ఉదయం నుంచి శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వచ్చిన భక్తులకు తంబి వేణుగోపాల్, శ్రీదేవి తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తాదులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నేడు ఘనంగా వీరభద్రస్వామి బ్రహ్మరథోత్సవం

**లేపాక్షి ఫిబ్రవరి 18 మనం న్యూస్:**

శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి మండలం లో వెలసిన శ్రీ దుర్గాపాపనాశేశ్వర వీరభద్రస్వామి ఆలయం నందు మహా శివరాత్రి సందర్భంగా ఈ నెల 17 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నవి. అందులో భాగంగా శనివారం ఉదయం శివపార్వతుల కళ్యాణం భక్తాదుల మధ్య అత్యంత వైభవంగా జరిపించారు. శివపార్వతుల కళ్యాణోత్సవం గురించి ఆగమికులు సునీల్ శర్మ భక్తులకు వివరించారు. ఉదయం అభిషేకార్చనలు, దీపోత్సవం, రుద్రహోమం తో పాటు సాయంత్రం నాలుగు యామముల పూజలు సాయంత్రం 6 గంటలకు వృషభ వాహనోత్సవం అత్యంత వైభవంగా జరిగాయి. శివరాత్రి సందర్భంగా ఆలయ ప్రాంగణములో విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శివరాత్రి పండుగ పురస్కరించు కొని వివిధ శివలయాములందు మండల ప్రజలు ప్రత్యేక పూజలు గావించారు. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ వీరభద్ర స్వామికి ఘనంగా బ్రహ్మరథోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నేడు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం. హెచ్. నరసింహమూర్తి తెలిపారు.

# ధర్మవరం ఆర్టీసీ డి.ఎం. పై విజలెన్స్ విచారణ.

**ధర్మవరం. ఫిబ్రవరి 18 మనం న్యూస్**

ధర్మవరం ఆర్టిసి డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్ పై శనివారం విజిలెన్స్ విచారణ జరిగింది. విజిలెన్స్ ఎస్సై విజయ్ కుమార్ విచారణ నిర్వహించారు. డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్ పై కార్మికుల నుండి ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ కు పలు ఫిర్యాదులు అందడంతో డిపోలోని కార్మికులను విజిలెన్స్ ఎస్.ఐ. విచారించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డిపో మేనేజర్ పై పలు అవినీతి ఆరోపణలు రావడంతో ఆర్ టి సి ఎండి ఆదేశం మేరకు విచారణకు తాము రావడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం డిపో మేనేజర్ శ్రీశైలంలో ఆన్ డ్యూటీ లో ఉన్నందున, అయన వచ్చేవరకు కార్మికులతో విచారణ చేస్తున్నామన్నారు. కార్మికుల ఆరోపణలపై విచారించి అవి వాస్తవమైతే నివేదికను ఎండి కు పంపడం జరుగుతుందన్నారు. కార్మికులపై డిపో మేనేజర్ అనుచిత ప్రవర్తన, కార్యాలయంలోని పలు అంశాలపై కూడా విచారిస్తున్నట్లు అయన చెప్పారు.

# ఆర్జేడినా? వైసీపీ నాయకుడాలి?



**విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ కేసులు అమానుషం..**

**తెలుగుదేశం బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య.**

**అనంతపురం. ఫిబ్రవరి 18 మనం న్యూస్**

ఆర్జెడి ప్రతాపరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఉపాధ్యాయులను ప్రలోభాలకు గురిచేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య,రాష్ట్ర అధికార ప్రతినిధి గంజ నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీనరసింహులు,నగర అధ్యక్షులు సిమెంట్ పోలన్నలు ధ్వజమెత్తారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కడప ఇన్చార్జ్ ఆర్జెడి ప్రతాప్ రెడ్డి ఓ అధికారిగా కాకుండా, వైకాపా నాయకుడిలా వ్యవహారిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కి,అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తుండడం దారుణమన్నారు.అర్ధరాత్రి సమయాలలో సమావేశాలు నిర్వహిస్తూ ఉపాధ్యాయులను ప్రసన్నం చేసుకోవడానికి విందులు నిర్వహించారన్నారు.విద్యార్థి సంఘాల నాయకులు సమావేశ ప్రదేశానికి వెళ్లి ప్రశ్నిస్తే, సమాధానం చెప్పకపోగా తిరిగి విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమంగా కేసులు పెట్టడం అమానుషమన్నారు.వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించడానికి ఆర్జేడి ప్రతాపరెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కనుక జిల్లా అధికారులు పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు మేధావులు, పట్టభద్రులు ఆలోచించి ప్రలోభాలకు లొంగకుండా, మెరుగైన సమాజానికి తోడ్పడే చట్టసభలకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి గెలిపించాలని వారు కోరారు.విలేకర్ల సమావేశంలో కురుబ సంఘం నాయకులు చంద్రాయుడు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కొయ్యగుర్ల పెద్దన్న, తెలుగు యువత జిల్లా నాయకులు నరేంద్ర యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే
# ఒక జనసేన తోనే సాధ్యం

- **కొండకమర్లలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం**
- **చిలకం మధుసూదన్ రెడ్డి**

**ఓబుల దేవర చెరువు ఫిబ్రవరి 18మనం న్యూస్:**

రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే జనసేన పార్టీ అధికారంలోకి వస్తే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితే అది సాధ్యమవుతుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు, మండల పరిధిలోని కొండకమర్ల గ్రామంలో శనివారం ఆయన జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తల కోసం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన క్రియా శీలక సభ్యత్వం ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని పిలుపునిచ్చారు, జనసేన పార్టీ సభ్యత్వం ఉన్న కార్యకర్తలకు ఏదైనా అనుకోని సంఘటన జరిగితే ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పార్టీ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఈశ్వర్, కార్యదర్శులు ధనుంజయ, ఓడీసీ మండల అధ్యక్షులు మేకల ఈశ్వర్, కొండబోయన సతీష్, అల్లాడి జయరాం, పూల శివప్రసాద్, మహేష్, పెద్దన్న, నరేంద్ర, చక్రపాణి, శంకర్, సద్దాం, ఉపేంద్ర, శ్రీనివాసులు జనసైనికులు పాల్గొన్నారు.

# మూడు రోడ్డు ప్రమాదాలు...

## - ఒకరు మృతి - ఇద్దరికీ తీవ్ర గాయాలు...

**గోరంట్ల ఫిబ్రవరి 18 మనం న్యూస్:**



మండల పరిధిలో జరిగిన మూడు రోడ్డు ప్రమాదాలలో ఇద్దరు తీవ్రంగా గాయపడగా ఒకరు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు, గుత్తి వారి పల్లి గ్రామానికి చెందిన ఆదినారాయణ (45) అను వ్యక్తి తన ద్విచక్ర వాహనంలో స్వగ్రామానికి గోరంట్ల నుండి వెళ్తుండగా చింతలపల్లి క్రాస్ వద్దకు వెళ్లగానే కారు ఢీకొనడంతో కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు, వెంటనే గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం 108 వాహనంలో హిందూపురం ఆసుపత్రికి తరలించారు, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు, అదేవిధంగా పలగలపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ (46) మన వ్యక్తి నేసే వాండ్ల పల్లి వద్ద అదుపుతప్పి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి,అలాగే వానవోలు గ్రామానికి చెందిన డ్రైవర్ గంగాధర్ హిందూపురం నుండి గోరంట్లకు ద్విచక్ర వాహనంలో వస్తుండగా పాలసముద్రం క్రాస్ వద్దకు రాగానే ఆటోను తప్పించిపోయి కిందపడడంతో గాయపడ్డాడు, గాయపడటంతో వెంటనే గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు నిర్వహించారు. చింతలపల్లి వద్ద జరిగిన ప్రమాద సంఘటనపై కారు యజమానుల వివరాలు తెలియాల్సి ఉంది.

# స్టడీ పార్క్ లో యువతకు ఉచిత ఎస్సై మోడల్ పరీక్షలు.

**అనంతపురం. ఫిబ్రవరి 18. మనం న్యూస్ :**



నిరుద్యోగ యువతకు ఉచిత పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నమూనా పరీక్ష బృహత్తరమైన అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సీపీఐ అనుబంధం ఎఐవైఎఫ్ నగర కార్యదర్శి మోహన్ కృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని రెండవ రోడ్డు స్టడీ పార్క్ లో యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మోడల్ పరీక్ష నిర్వచించారు. ఈ సందర్భంగా మోహన్ కృష్ణ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన అనంతపురం జిల్లాలో వేలాది మంది నిరుద్యోగులు ఆర్థిక ఇబ్బందులతో పోటీ పరీక్షల కోసం కోచింగ్ సెంటర్లకు వెళ్ళలేక,శిక్షణ పొందలేని స్థితిలో ఉన్నారన్నారు.అనేక మంది పేద, మధ్యతరగతి నిరుద్యోగులు స్టడీ పార్కుల్లో చదువుకుంటూ ఏళ్ల తరబడి కానిస్టేబుల్, ఎస్సై ఇతర ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షల కోసం చదువు కుంటున్నారన్నారు. ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో యువత భవిషత్ కోసం నిర్వహిస్తున్న ఉచిత మోడల్ పరీక్ష నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నగర ఉపాధ్యక్షులు శ్రీకాంత్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# వీరనారాయణ స్వామి పరుష ప్రశాంతంగా నిర్వహించాలి

## – అడిషనల్ ఎస్పీ రామకృష్ణ ప్రసాద్

**ముదిగుబ్బ ఫిబ్రవరి 18, మనం న్యూస్.**

వీరనారాయణ స్వామి పరుష ప్రశాంతంగా నిర్వహించాలని శ్రీ సత్య సాయి జిల్లా అడిషనల్ ఎస్పీ రామకృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం మండలంలోని బండ్లపల్లి కొట్టాల కొట్టాల సమీపంలో వెలసిన వీరనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేలా జాగ్రత్తలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అయన స్వామి పరుష ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు.



పరుష ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్పీ

అనంతరం బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బందికి సూచనలు, సలహాలు అందించారు. ఈ పరుస మూడు రోజులు పాటు నిర్వహించేవిధంగా ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టంగా పనిచేయాలని సూచించారు. బందోబస్తులో ఎక్కడ ఈ చిన్న పొరపాటు లేకుండా పరుషను శాంతియుతంగా నిర్వహించేలా కొనసాగేలా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. అయన వెంట ఎస్సై హేమంత్, పోలీసు సిబ్బంది వున్నారు.

# వైవి రావ్ అకాల మరణం

**ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ కు తీరని లోటు.**

**ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి.**

**అనంతపురం, ఫిబ్రవరి 18. మనం న్యూస్**

ఎపి ఎస్ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వై.వి. రావ్ ఆకస్మిక మృతికి ఆర్.టి.సి. కార్మిక సంఘాలవారు తీవ్ర సంతాపం తెలిపారు.ఈ నేపద్యంలో ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఎఐటియుసి నాయకులు నివాళులర్పించారు.శనివారం జిల్లా కేద్రంలోని సీపీఐ ప్రధాన కార్యాలయంలో ఎఐటియుసి నాయకులు దివంగత కామ్రేడ్ వైవి రావ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు,ఎఐటియుసి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు వై వి రావ్ హఠాన్మరణం ఉద్యోగులు, కార్మికుల ఉద్యమానికి తీరని లోటన్నారు.ఉద్యోగుల పీఆర్సీ కోసం జరిగిన ఉద్యమంలో అయన చురుగ్గా పాల్గొన్నారన్నారని గుర్తు చేశారు. ఆర్టిసీ ఎంప్లాయిస్ యూనియన్ లో నగర స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకూ ఎదిగారని ఆయన నిజాయితీ నిబద్ధతలకు మారుపేరుగా నిలిచారన్నారు.ఆయన చనిపోవడానికి రెండు గంటల ముందు కూడా ఉద్యోగుల సమస్యలపై ప్రముఖ టివి ఛానల్లో మాట్లాడారని చెప్పుకొచ్చారు.కామ్రేడ్ వై.వి. రావ్ ను కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు.మృతుడి కుంటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యాక్రమంలో సత్యసాయి జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్,ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, కార్యనిర్వాహక అధ్యక్షుడు కృష్ణుడు, ఉపాధ్యక్షుడు రాజు, ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ ప్రధాన కార్యదర్శి ఖాన్,నాయకులు కొండయ్య, నాగరాజు, రామకృష్ణ రెడ్డి,శీనా, ఎఐటియుసి నగర నాయకులు హరికృష్ణ,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నారా చంద్రబాబు నాయుడు పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి టీడీపీ ర్యాలీ.



**ఉరవకొండ ఫిబ్రవరి 18 మనం న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు నాయుడి పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆధ్వర్యములో పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి టవర్ క్లాక్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఇరిగేషన్ మాజీ రాష్ట్ర డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, మండల అధ్యక్షులు విజయభాస్కర్, ప్యారం కేశవ నంద, మోపిడి గోవిందు, ఇంద్రావతి వెంకటేశులు, ఇంద్రావతి ఓబులేసు, ఇంద్రావతి సుధాకర్, జెండా రహంతుల్లా, ఖలందర్, శంకర, సుదర్శన్, ఎస్సీ సెల్ వరప్రసాద్, నిమ్మల ప్రసాద్, సోషల్ మీడియా మనీ, అల్లాబ కాష్, నూర్, వద్దే లాల్ స్వామి, విశ్వనాథ్, ఎం రామాంజనేయులు, వార్డు నెంబర్ బి.గోపాల్, ఎంబిసి సాధికార సభ్యులు, వజ్రకరూరు మండలం కడమలకుంట నూతేటి వెంకటేష్, చాబాల ఎర్రి స్వామి, చల్ల అనంత్, విడపనకల్లు బీడీ మారయ్య, కాలువ మారయ్య, కొట్టాలపల్లి రవి,ఉడబండ వన్నూరు స్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జేసిబి తో కంపచెట్లు తొలగింపు.



**విడపనకల్లు ఫిబ్రవరి 28 మనం న్యూస్ :**

విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో శివరాత్రి సందర్భంగా జరగబోవు సుంకల పార్వతి దేవి రథోత్సవం, నిర్వహిస్తారు. సర్పంచ్ ఖ్యులా రాణి ఆధ్వర్యంలో శివాలయం దగ్గర, మెయిన్ బజార్, పలు కాలనీలో రోడ్లు ,దిబ్బలు, డ్రైనేజ్ కాలువలను, జెసిబి ద్వారా శుభ్రపరచారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు నల్ల సుంకన్న, డిష్ వెంకటేష్, దాసరి వెంకటేష్, శంకర్ ,శాఖమ్మ గారి సుంకప్ప, సున్నం రాముడు, రాజశేఖర్ పాల్గొన్నారు.



## మార్కండేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ...

**నల్లచెరువు, ఫిబ్రవరి 18 (మనం న్యూస్):**

నల్లచెరువు మండలం స్థానిక గీతా మందిరం, రోడ్డులోని భక్త మార్కండేయ స్వామి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన ఆలయంలో శివలింగానికి పాలు, నెయ్యి, పండ్లతో,అభిషేకాలు చేసి, పులహోరాలతో పండ్లతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు.

మండల వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో శివ భక్తులు, ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.

## చంద్రబాబు పర్యటనను
# అడ్డుకోవడం అతి దారుణం

- ఆనాడు చంద్రబాబు ఇలా చేసి ఉంటే జగన్ పాదయాత్ర చేసేవారా
- పోలీసులును అడ్డం పెట్టుకొని చంద్రబాబును అడ్డుకోవడం మంచి పద్ధతి కాదు

**కదిరి ఫిబ్రవరి మనం18 న్యూస్:**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు అనుమతులు ఇచ్చి తర్వాత పోలీసులను అడ్డుపెట్టు కొని పర్యటనకు అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు, కదిరి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు శనివారం స్థానిక అంబేద్కర్ సర్కిల్లో నల్లని రిబ్బన్లు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు బండారు మనోహర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల సమస్యలు తెలుసుకోవడంలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా వనపర్తి లో పర్యటిస్తుంటే అడుగడుగున పోలీసులు అడ్డంకులు సృష్టించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు, ఆనాడు తమ అధినేత చంద్రబాబు నాయుడు అనుకొని ఉంటే జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసేవారా



అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు రాజశేఖర్ బాబు, బిఎస్ఎన్ఎల్ భాస్కర, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు విశ్వనాథ్, ప్రకాష్, హరి, శాన్వాజ్. బషీర్. రాజేంద్రనాయుడు , రమణ. రమేష్. బాబు. చిన్న అక్బర్. తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వరాలయం లో ఘనంగా శివరాత్రి వేడుకలు...

– కేరళ వాయిద్య కళాకారులచే నృత్యాలతో శివపార్వతుల గ్రామోత్సవం...

**గోరంట్ల ఫిబ్రవరి 18మనం న్యూస్:**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకుని పట్టణంలోని ద్యామరోడ్డు వద్దగల సోమేశ్వర ఆలయం, ప్రధాన పట్టణ ప్రధాన రహదారి లో ఉన్న మాధవ రాయ దేవాలయం, గంగంపల్లి రోడ్డు లోగల శివాలయం, రేణుక ఎల్లమ్మ దేవి దేవాలయం, గుమ్మయగారి పల్లి దగ్గర ఉన్న మారెమ్మ దేవి ఆలయాలు భక్తులతో సందడి చేశాయి.శనివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గోరంట్ల పంచాయతీ ఉపసర్పంచ్ రాజారెడ్డి శివ స్వామి ఆధ్వర్యంలో సోమేశ్వర ఆలయంలో శివరాత్రి పర్వదిన సందర్భంగా ప్రతి ఏటా శివమాల ధరించి,



శివాలయంలో 42 రోజులు శివుని దీక్ష చేయడం ఆనవాయితీగా వస్తుంది. శివరాత్రి పండుగ రోజు ఉదయం రుద్రాభిషేకం మహాహోమం, శివపార్వతుల కళ్యాణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం విద్యుత్ అలంకరణలతో హంస వాహనంపై శివపార్వతుల ఊరేగింపు మహోత్సవ కార్యక్రమం కేరళ వాద్య కళాకారులచే, గ్రామోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

## శ్రీ సిద్దేశ్వర స్వామి సన్నిధిలో అన్నదానం

**అమరాపురం,ఫిబ్రవరి 18,మనంన్యూస్:**



అమరాపురం మండలంలోని ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలిరోజు మహాశివరాత్రి సందర్భంగా శనివారం గుడిబండ మండలంనకు చెందిన తిమ్మలాపురం గ్రామానికి చెందిన ఉంచిటివక్కలిగ సంఘం డైరెక్టర్ కరుణాకర్,అతని స్నేహితుడు వీరజ్జనపల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ చంద్రన్న,బసవరాజులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలను జరిపించారు.స్వామివారికి తమ మొక్కుబడిలో భాగంగానే స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నదానం నిర్వహించినట్లు దాతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన మహాశివరాత్రి వేడుకలు

**ధర్మవరం, ఫిబ్రవరి 18మనం న్యూస్:** పట్టణంలోని పలు దేవాలయాల్లో శనివారం మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు దాతలు భక్తాదుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. శివనామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఇందులో భాగంగా పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు కాశీ విశ్వనాథ స్వామి (శివకేశవ గుడి) కీర్తిశేషులు అరిగెల పోతన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో శివునికి ప్రత్యేకంగా పూజలు అభిషేకాలు నిర్వహించారు. అరిగల సాలమ్మ వారి కుటుంబ సభ్యులు భక్తులకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి శివ దర్శనం చేయించారు. ఆలయాన్ని వివిధ పూలమాలలతో అలంకరణ విద్యుత్ దీపలంకరణ భక్తాదులను ఎంతగానో ఆకట్టుకుంది. అర్చకులు చంద్రమౌళి వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య పూజలతో పాటు రుద్రాభిషేకాన్ని భక్తాదుల చేత అభిషేకాన్ని చేయించారు. పట్టణంలోని గాంధీనగర్, ప్రియాంక నగర్, కొత్తపేట, వైయస్సార్ కాలనీ, చెరువు కట్టపై శివాలయాలతో పాటు చెన్నకేశవ స్వామి గుడి వాసవి గుడి లోని కోట చౌడేశ్వరి దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు అభిషేకాలు పాలాభిషేకం రుద్రాభిషేకం పుష్పాభిషేకమును నిర్వహించారు. ఆలయాల్లో మహిళలు దీపారాధన చేశారు, అన్ని ఆలయాల్లో రాత్రి జాగరణ చేయటానికి వివిధ కార్యక్రమాలతో పాటు పౌరాణిక నాటికలు, భజన కార్యక్రమాలు, తోలుబొమ్మలాట, హరికథ వంటి కార్యక్రమాలను కూడా సిద్ధం చేశారు. చక్రవర్తి థియేటర్ వద్ద గల కాలభైరవ స్వామి ఆలయంలో కూడా శివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం వచ్చిన ఈ మహాశివరాత్రి రోజు అతి పవిత్రమైన రోజుగా పురోహితులు చెప్పడం వల్ల ,పట్టణంలోని శివాలయాలు భక్తాదుల సందడి వేల సంఖ్యలో నెలకొంది.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

**పెనుకొండ రూరల్ ఫిబ్రవరి 18 మనం న్యూస్**

మండల పరిధిలోని వెంకటగిరి పాలెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి విద్యుత్ ఘాతంతో మృతి చెందాడు కియా ఇండస్ట్రీస్ ఎస్ఐ వెంకటరమణ తెలిపిన వివరాల మేరకు వెంకటగిరి పాలెం గ్రామానికి చెందిన కురుబ ఎల్లయ్య 42 ఇంటి వద్ద నీరు పడుతుండగా విద్యుత్ శాఖ తో మృతి చెందాడు విషయం తెలుసుకున్న ఎస్ఐ వెంకటరమణ సంఘటన స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం పెనుగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామన్నారు విషయం తెలుసుకున్న సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్నారాయణ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మార్చురీలో ఎల్లప్ప మృతదేహాన్ని పరమర్శించి నివాళులర్పించారు వారి కుటుంబానికి ఆదుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి మండల కన్వీనర్ బాబు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## వైభవంగా కాశీ విశ్వనాథ స్వామి రథోత్సవం.. పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి దంపతులు.

**ధర్మవరం. ఫిబ్రవరి 18 మనం న్యూస్**

పట్టణంలోని శివానగర్ లో మహా శివరాత్రి సందర్భంగా శనివారం పురాతమైన శ్రీ బచ్చు నాగంపల్లి కాశీ విశ్వనాథ స్వామి రథోత్సవము శనివారం అంగరంగ వైభవంగా జరిగింది.కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. శివపార్వతుల ను ప్రత్యేకంగా అలంకరించబడిన నూతన రథముపై నెలకొల్పి శివనామ స్మరణతో రథంను లాగారు.కాగా తెల్లవారు జామున పార్వతీ పరమేశ్వర కళ్యాణోత్సవంను ఎమ్మెల్యే కేతిరెడ్డి దంపతులు నిర్వహించారు. పూజల అనంతరం మడుగు తేరును లాగుతూ మధ్యాహ్నం వరకు ఆలయం వద్దనే నూతన రథాన్ని భక్తాదుల సందర్శనం కోసం ఉంచారు. వేలాదిమంది భక్తాదులు తరలివచ్చి ఉత్సవాలను తిలకించారు. ఈ రథోత్సవ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ లింగం నిర్మల, వైస్ చైర్మన్లు పెనుజూరు నాగరాజు, భాగ్యలక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు భక్తాదులు పాల్గొన్నారు.కాగా మొట్ట మొదటిసారి ఈ రథోత్సవం జరగడం పట్ల పట్టణ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేసారు.వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసారు.

## ఓట్ల లెక్కింపుకు పటిష్టమైన ఏర్పాట్లు.



**అనంతపురము, ఫిబ్రవరి18, మనం న్యూస్ ప్రతినిధి :**

అదేవిధంగా స్ట్రాంగ్ రూమ్ లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ఓట్ల లెక్కింపు పూర్తయ్యేదాకా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచాలని, వీడియోగ్రఫీ ని కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ హాల్లో సరైన క్రమంలో టేబుల్స్, ఫెన్సింగ్, రెండు వైపులా రాకపోకలు ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు.చీఫ్ ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన సూచనలు మేరకు కౌంటింగ్ సక్రమంగా నిర్వహించాలన్నారు. కౌంటింగ్ కేంద్రముల బందో బస్తు, వెహికల్ పార్కింగ్ విషయంలో అయన పోలీసు అధికారుల తో చర్చించారు. దానితో పాటుగా రెవెన్యూ అధికారులకు కౌంటింగ్ కేంద్రములలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తగిన చర్యలు గైకొనవలసినదిగా ఆదేశించారు. జేఎన్టీయూలో కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ కు లేఖను పంపాల్సిందిగా డి. ఆర్. ఓ. కు సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రి దేవి, అనంతపురము రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జేఎన్టీయూ ప్రొఫెసర్ చంద్రమోహన్ రెడ్డి, ఆర్అండ్బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి,ఈఈ ప్రసాద్ రెడ్డి, డిఈ బాల కాటమయ్య, నోడల్ అధికారులు నాగేశ్వర్ రెడ్డి ,హరికుమార్ ,స్థానిక తహశీల్దార్ శ్రీధర్ మూర్తి, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### సోమావతి అక్కదేవతల ఆలయంలో
# శివరాత్రి ప్రత్యేక పూజలు

**ఓబుల దేవర చెరువు ఫిబ్రవరి18 మనం న్యూస్:**

భక్తుల కొంగు బంగారం భక్తులు మనసారా ప్రార్థిస్తే వారి కోరికలు నెరవేర్చే శ్రీ సోమావతి అక్కదేవతల ఆలయంలో శివరాత్రి పండుగను పురస్కరించుకొని ఆలయంలో పూజారి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, స్వయంభుగా సోమావతి నది ఒడ్డున వెలిసిన సప్త అక్కదేవతల ఆలయంలో శనివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం సాయంత్రం 5 గంటల నుంచి గిరి గల పూజ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు, రాత్రి 8 గంటలకు జ్యోతి కార్యక్రమం మరియు భజన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం రాత్రి 10 గంటల నుంచి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన నిర్వహించినట్లు ఆలయ పూజారి వెంకటేష్ తెలిపారు, శివరాత్రి మహోత్సవాన్ని పురస్కరించుకొని దాతల సహకారంతో వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు, ఇక్కడ దేవస్థానానికి ఒక్కసారి విచ్చేసి మనసారా అక్కదేవతలను ప్రార్థించినచో తమ కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం అని పూజారి వెంకటేష్ తెలిపారు, ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పుష్పాలతో అలంకరించి వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు పూజారి వెంకటేష్ సామాజిక సేవా కార్యకర్త మల్లెల రమేష్ పేర్కొన్నారు, అక్కదేవతల గుడి దినదిన అభివృద్ధి చెందుతుందని ఇంకా దాతలు ఎవరైనా ఉంటే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వారు ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో ఓబుల దేవర చెరువు మండల ప్రజలు పుర ప్రముఖులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో అక్కదేవతలు



ప్రత్యేక పూజల్లో శివపార్వతులు

### చంద్రబాబు పర్యటన, లోకేష్ పాదయాత్రలు అధికార పార్టీ నాయకులకు
# నిద్ర లేకుండా చేస్తున్నాయి.

**ధర్మవరం. ఫిబ్రవరి 18 మనం న్యూస్ :**

వైసిపి వారు పోలీసుల ద్వారా అడ్డుకోవడమే కాకుండా అక్రమ కేసులు పెడుతున్నారంటూ శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులు పెట్టినంతమాత్రాన టిడిపి శ్రేణులు ఎక్కడా వెనకడుగు వేయరన్నారు. యువ గళం పేరుతో నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర ఉమ్మడి చిత్తూరు జిల్లాలో విజయవంతంగా సాగుతోందని శ్రీరామ్ అన్నారు. అన్ని వర్గాల వారితో లోకేష్ మమేకమవుతూ ముందుకు సాగుతున్నారన్నారు. లోకేష్ పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి అధికార పార్టీ నాయకులకు భయం పుట్టుకుందన్నారు.అందుకే అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని శ్రీరామ్ అన్నారు. టిడిపి కార్యకర్తలు నాయకులపై ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. మరి కొన్ని రోజుల్లో పాదయాత్ర జిల్లాలోకి ప్రవేశిస్తుందని.. పార్టీ కార్యకర్తలు, నాయకులు నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయడానికి సిద్ధం కావాలని కోరారు. బత్తలపల్లి మండలంలో ఎక్కడెక్కడ నారా లోకేష్ పాదయాత్ర ఉంటే బాగుంటుందన్న దానిపై కార్యకర్తలు నాయకులతో అయన చర్చించారు. లోకేష్ పాదయాత్రలో పాల్గొనడానికి చాలా గ్రామాల్లో ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. ఒక్కో పంచాయతీలో పాదయాత్ర జరిగినప్పుడు సమీపంలో ఉన్న గ్రామాలన్నీ వచ్చేలా ప్రణాళిక చేయాలని శ్రీరామ్ సూచించారు. ముఖ్యంగా ప్రజల సమస్యలు తెలుసుకునే విధంగా పాదయాత్ర రూట్ మ్యాప్ ఉండాలన్నారు. పాదయాత్రలో ఎక్కువ మంది జనం కలిస్తే ఆ స్పందన వేరేలా ఉంటుందన్నారు. ఇప్పటి నుంచే పాదయాత్రకు సంబంధించి ఏర్పాట్లపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిదే విజయం కావాలి.**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటమి భయం పట్టుకుందని అందుకే ఇప్పటి నుంచే ప్రలోభాలకు తెర లేపారని శ్రీరామ్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే నోటిఫికేషన్ కూడా విడుదలై నామినేషన్ల ప్రక్రియ జరుగుతోందన్నారు. మండలంలో పట్టభద్రులు ఎంతమంది ఉన్నారు. వారు ఏ పార్టీ వైపు ఉన్నారన్నది ఇప్పటికే ఒక అంచనా ఉంటుందన్నారు. అధికార పార్టీపై చదువుకున్న ప్రతి ఒక్కరూ వైసిపి పట్ల వ్యతిరేకతతో ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో టిడిపి అభ్యర్థికి ఓటు వేసేలా చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి ఒక్క ఓటర్ని కలిసి టిడిపి అభ్యర్థి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల ద్వారా వైసీపీకి ఓటమి రుచి చూపించడమే కాకుండా ఆ పార్టీ పతనానికి బీజం పడాలని శ్రీరామ్ అన్నారు.

## "మహాశివరాత్రి మహోత్సవం"

**అనంతపురము, ఫిబ్రవరి18, మనం న్యూస్ :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక తపోవనం నందు శివాలయంలో "మహాశివరాత్రి మహోత్సవం"లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో అనంతనాగ్ సంగీత స్వర్గ కల్చరల్ కమిటీ వారిసౌజన్యంతో పద్మశ్రీ ఘంటశాల కల్చరల్ రూరల్డెవలప్మెంట్ సొసైటీ మరియు సంస్కారభారతి వారి సహకారంతో ఏర్పాటుచేసిన "హరహర శంభో" సంగీత విభావరి కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ మేయరు శ్రీ కోగటం విజయ భాస్కర్ రెడ్డి గారు, ఇతర పురప్రముఖులు,పెద్ద ఎత్తున భక్తాదులు హాజరయ్యారు.

